# కథ వేరేమిటి...?

కాలేజీ ఆవరణంతా గగ్గోలుగా యుంది!

అందరూ ఆ గోడపై బొమ్మలు జూస్తున్నారు... నవ్వుకుంటున్నారు.

అక్షరాలు చదువుతున్నారు. అహో! ఊహలతో తేలియాడుతున్నారు. మణి-కుమార్‌ల మీద శృంగార భాషా ప్రయోగ చాకచక్యంతో చెక్కిన యతి ప్రాసలను జూచి... ఆ సంవత్సరమే కాలేజి మెట్లెక్కిన శారద ఘాడంగా నిట్టూర్చి, యిదే మన ప్రగతి...! యివి మన చదువులు... స్వగతంగా అనుకుంది!!

మణి ఉన్నత కుటుంబం నుండి వచ్చిన కన్య!

కుమార్ ఓ తోటమాలి కొడుకు...!

అయితే ఏం?

పవిత్ర స్నేహాని కంతస్తులేవడు అడ్డురావు...!!

మణి, కుమార్, అప్పుడప్పుడు మాట్లాడుకోవడం జూసింది గానీ... మరీ యింత అసహ్యంగా ప్రవర్తిస్తారంటే శారద హృదయం ఒప్పుకోలేదు.

వారిరువురి కళ్ళల్లోని నిర్మలానురాగాన్నే జూసింది గాని కాంక్షను కాముకత్వాన్ని చూడలేదు...

కుమార్ అప్పుడప్పుడు శారదతోనూ మాట్లాడాడులే. అయితే ఆ మాటల్లో అర్థించుకోవాలనే ఆరటం గానీ దర్పంగానీ ప్రదర్శించలేదు

మరిదేమిటి...? ఏం జూసి వీళ్ళిలా రాసేరు...?

ఆవిడాలోచనల నుండి వేరుకోకముందే కీచుమంటూ ఆగింది కళావతి కారు.

కళావతి కాలక్షేపాని కాలేజీలో చేరిందనుటలో అణుమాత్రం అతిశయోక్తి లేదు!

లెక్చరర్స్‌కు పేర్లు పెట్టడం యువకులను కవ్వించడం, ఆవిడ కన్నా అందమైన అమ్మాయిల శీలం మీద దుష్ప్రచారం చేయడం ఈ విడ దిన చర్య!

ఈవిడ్ని అనుకరిస్తూ యిప్పుడిప్పుడే అర్ధనగ్నంగా అలంకరించుకోవడం నేర్చుకుంటున్న కృష్ణవేణి— స్లీవ్‌లెస్ జాకెట్ మీద జార్చుతూ ఉన్న పైటను సర్దుతున్నట్టు నటిస్తూ... కళావతిని జేరి గుసగుసలాడింది...!!

కళావతి కళ్ళు అగ్నిగోళాలయ్యాయి...!!

భృకుటి ముడివడింది...! కారుడోర్ దబ్‌మని మూసింది...!

భామిని బలంగా నన్నింది...! త్వర త్వరగా అడుగులు వేస్తూ ఆ బొమ్మలు గీసియున్న గోడదగ్గరకు జేరింది...!!

ఈ కామినికింత జెలసీ ఎందుకో?

శారద స్వగతంగా ప్రశ్నించుకుంది.?

సమాధానం కూడా ఆవిడ ప్రశ్నలోనే మేళవించి యుండడం వలన కాబోలు సన్నగా నవ్వుకుంది. కళావతితో పరిచయమున్న విద్యార్థులందరూ పలకరింపుగా నవ్వేరు

ఆ కనుసైగలకు సమాధానం చెప్పకుండానే బొమ్మల క్రింద అక్షరాలను చదువుకుంది!! ఆవిడ హృదయం ఒక్కసారి భగ్గుమంది!!

"అబ్బ ఈ ఆర్టిస్టెవరో తెలిస్తే మంచి ప్రజెంటేషన్ యిచ్చేదాన్ని..."

ప్రక్కనున్న కృష్ణవేణి భుజాన్ని గట్టిగా చరిచింది!!

పేరు రాయలేని పిరికివాణ్ణి అబద్ధాలకోరును అభినందిస్తున్నందుకు శారద కసిగా తిట్టుకుంది కళావతిని!

ఇంతలో ఓ చిలిపి విద్యార్థిని ఛాక్ పీస్‌తో ఆ బొమ్మల క్రింద— ఈ కళాకారుని పేరు తెలిపిన కళావతిని బహుమానముగా యీయబడును— అని రాసింది.

అందరూ గొల్లున నవ్వేరు.

తోక త్రొక్కిన త్రాచులా విసవిసా వెళ్ళి సెక్రటరీ గుర్నాధ్ రెడ్డితో గుసగుసలాడింది.

అంతే!

మరుక్షణం మరో కుర్రవాడు హేండ్ కర్చీఫ్‌ను నీళ్ళల్లో తడిపి కళావతి పేరు మాత్రం చెరిపివేశాడు...!

"ఆ బొమ్మలు కూడా చెరిపేస్తే వీళ్ళ సొమ్ము ఏంపోయిందీ...?

బాధగా అనుకొంది శారద!

కృష్ణవేణి, కళావతి మోములపై నవ్వులు నాట్యమాడేయి!!

"దగ్గరిగా వెళితేనే నన్ను అసహ్యించుకునే ఆ ప్రవరాఖ్యుడు ఈ సోడాబుడ్డి మొఖం రాజమణిని శిరోమణి గా ధరించే దేమిటే?" హేళనగా అంది కళావతి!

పైటను జార్చుతూ సవరించుకుంటున్న కృష్ణవేణి ఫక్కున నవ్వు నటించి ఏం జోక్ విసిరేవే కళా...! అయినా యిదీ మన మేలు కే— ఒక స్త్రీ నివాసన జూచిన కుక్క ఇక మన చుట్టూ కూడా

(14వ పుటలో)

# కథ పేరేమిటి...?

(7వ పుట నుండి)

తిరక్కపోదు! మళ్ళీ ప్రయత్నించి చూడు... సలహా నిచ్చింది. వారెంత అసహ్యంగా మాట్లాడుకుంటున్నారో నన్న జ్ఞానం ఇద్దరిలో ఎవరికీ లేదు!!

మరికొంద రాడపిల్లలు ప్రత్యేక శ్రద్ధతో వారి సంభాషణలనిటున్నారు.

తెల్లనిబట్టలతో నిర్మలంగా నవుతూ కుమార్ కాలేజీ ఆవరణలో అడుగు పెట్టేడు.

"అడుగో హీరోవచ్చేడే!" ఎగతాళిగా అంది కళావతి.

కృష్ణవేణి కళ్ళు కుమార్‌ని ఆశగా జూడ్డం గమనించిన కళావతి" ఎందుకే అలా దెయ్యంలా చూస్తావ్ ఆ ఎంగిలి మనిషిని అడిగింది

"అబ్బ మణి ఎంతఅదృష్టవంతురాలా యని ఆలోచిస్తున్నాను..."

"నోర్ ముయ్...! నేను తలచుకుంటె క్షణంలో వాళ్ళను వేరుచేస్తాను" కసిగాఅంది కళావతి!

గుంపును తొలగించుకుని బొమ్మలను చూచేడు కుమార్! అతని కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు దిరిగినై!

పడిపోతాయనేమో, చేతిలోవున్న పుస్తకాలను గట్టిగా పట్టుకున్నాడు.

మౌనంగా గేటుదాటి రోడ్డెక్కాడు.

విద్యార్థులను తొలగించుకుని కుమార్ దగ్గఱకు చేరింది శారద,

"ఇదీసంవత్సరమే కాలేజీ మెట్లెక్కింది, అప్పుడే కుమార్‌కి ప్లాను వేస్తున్నట్టుందే... అక్కసుతో అంది కృష్ణవేణి.

"నోర్ ముయ్! కనిపించిన ప్రతి దాన్ని కౌగలించుకునే రకంగాదు కుమార్! అయినా అంతవరకూ వస్తే నేనూరుకుంటానా...?"

హృదయాన్ని అసూయతో అదిమి పెట్టుకుని మేకపోతు గాంభీర్యం నటించింది కళావతి!

"కుమార్! ఎందుకు వెళ్ళిపోతున్నావ్?" కంగారుగా ప్రశ్నించింది శారద!

"శారదా! నేనే పాపమూ ఎరుగను...! నామూలాన ఒక అమ్మాయకురాలు శీలం శంకించబడిందంటే నాకెంత బాధగానో వుంది... నేనింక ఏమొఖం బెట్టుకుని మణిని చూడను...దయచేసి మణితో చెప్పు...ఈ ప్రచారానికి నాకు ఏం సంబంధంలేదని..." భారంగా ముందుకు సాగిపోయేడు కుమార్. శిలా ప్రతిమలా నిలబడింది శారద!

"ఏమిటే హారన్ ఎతగొట్టినా వినిపించడంలేదా?" నవ్వుతూ శారద భుజంపై చేయివేసింది రాజమణి.

"ఏం చెప్పమంటావ్ మణీ...! మన కాలేజీ చదువు లిలాతగలడ్డాయ్" బాధగా అంది శారద.

"ఏడ్చినట్లుంది నీ సస్పెన్స్...... భగ్నప్రేమికలా మాట్లాడకు ... ఏం జరిగింది...?" విషయాన్ని తేలిగ్గా తీసుకోవడం రాజమణి కలవాటు.

ఇంతలో కాలేజీ ఆవరణలోని విద్యార్థినీ విద్యార్థులందరూ రాజమణి శారదలను చూస్తున్నారు.

"అదేమిటే... అందరూ నన్ను క్రొత్తగా జూస్తున్నారు.. ?"

శారద చేయిపట్టుకుని జిజ్ఞాసగా గుంపుదగ్గఱకు చేరింది...! ఆశ్చర్యకరమైన విషయమేమంటే రాజమణిని ఒక్కరూ నోరెత్తి యేమి అనలేదు...!

కొందరి కళ్ళల్లోని పవిత్ర శక్తి అలాంటిది!

ఆగోడమీద బొమ్మలను చూచి నిశ్చేష్టురాలైంది మణి. శారద మణి భుజంపై అనునయంగా చేయి వేసింది.

"కుమార్ కాలేజీకొచ్చేడా—? పాపం! అతని దసలే సున్నితమైన హృదయం..." జాలిగా కళ్ళు దుడుచుకుంది అంత విషాద సన్నివేశంలోనూ శారద హృదయం మందంగా నవుకుంది.

'రాజహంసను బాజహంసే కోరుకుంటున్నట్లుగా మీ యిద్దరివీ? అమృత హృదయాలు మణీ...సరిగ్గా కుమార్ యిదేమాటన్నాడు..."

"నిజంగా...! ఏమన్నాడే... ?" స్వరాన్ని తగ్గించి సంభ్రమముతో జిజ్ఞాసగా అడిగింది.

"అబ్బ! ఆశ!

"ప్లీజ్ చెప్పు...నీకు మంచి ప్రజెంటేషన్ యిస్తా..."

"మణి నన్నపార్థం చేసుకుంటుందేమో...ఇంకావిడ మొఖం ఎలా చూడను... మరికొన్ని మాటలు కలిపి ఉత్సాహంగా జెప్పింది శారద

"పిచ్చి కుమార్! నిన్నెందుకపార్థం జేసుకుటాన్లోయ్... సరే... నేను చదువుకోపోయినా ఫర్వాలేదు ... పాపం... కుమార్ చదువుకోపోతే ఎలా...అం...నేనొక గమ్మత్తుచేస్తాను నిపూరుకో—స్వరాన్ని పెంచి "మై డియర్ ఫ్రెండ్స్...ఇన్నాళ్ళు పెండ్యులంలో ఊగుతున్న నామనస్సు నీ బొమ్మలతో ఒక నిర్ణయానికి దీసుకొచ్చేరు... థేంక్స్ త్వరలో కుమార్ నేను దంపతులం కాబోతున్నాం... మీరందరూ రావాలి. కళా, కృష్ణా మీరు మాత్రం మర్చిపోకండి అందరికీ సరిగ్గావినపడేలా అంది.

కళ మోము కళావిహీనమైంది. భృకుటి ముడిపడింది. క్రింది పెదవిపై పంటితో నొక్కుకుంది!!

---

శారద మోము ప్రసన్నంగావుంది. మణి మళ్ళీ కారెక్కి స్టీరింగ్ ముందు కూర్చుంది.

'ఎక్కడికి కెళుతున్నావ్ ?' శారద ప్రశ్నించింది.

'ఇంటికే. ఇక నే చదివి ఎవర్ని ఉద్ధరించాలి మా అమ్మగారు పోయినదగ్గర్నుండి మా నాన్నగారు నన్ను చాలా ప్రేమగా పెంచేరు. నామాట కాదనరు. ఇక మా అన్నయ్యముందు కాసేపు నేనేడిస్తే చాలు. తప్పకుండా ఒప్పుకుంటాడు. కుమార్‌ని కాలేజీకి పంపిస్తాను.. కాస్త కళావతి కళ్ళల్లో పడకుండా జూడు' నవుకుంటూ యిద్దరూ విడిపోయేరు.

★ ★ ★

తెల్లవారింది

తెల్లని లాల్చీ పైజామా. వేసుకున్నాడు కుమార్.

చదువుకుంటున్నాడు తోటలో ఇంతలో——

శారద తోటలోనికొచ్చింది.

ఆశ్చర్యంతో ఆహ్వానించేడు కుమార్.

'క్షమించు కుమార్, మిమ్మలను డిస్టర్బ్ చేసినట్లున్నాను...'

నీవు తెచ్చుకుంటూ కూర్చుంది శారద.

"అలాటిదేమీ లేదండీ... ఈ పేదవాడింటికి దేవతలు రావడం...

"అంత పెద్ద మాటలు ప్రయోగించకు, కుమార్. నీకోవిషయం చెప్పిపోదామని వచ్చాను."

ఇంతలో కుమారుతండ్రి వాళ్ళిద్దరు దగ్గఱ కొచ్చేరు.

"ఎవర్రా. నాగేంద్రంగారమ్మాయి రాజమణిగారుగాదే"

'కాదునాన్న ఆవిడ స్నేహితురాలు. శారదగారు.'

వాళ్ళ గౌరవపద ప్రయోగాలకు నవ్వుకుంటూ

నమస్కారమండీ అంది శారద.

నమస్కారమమ్మా... కూర్చోండి అక్కడేవున్న మామిడిచెట్లకుపాదుచేయసాగేడు.

మనం బయట కెళదాం మెల్లగా అంది శారద పైకిలేస్తూ—— మందంగా నవుకుంటూ శారద ననుసరించేడు కుమార్.

వెళుతున్న యిద్దర్నీ ఒక్కక్షణం జూచి తన పనిలో నిమగ్నుడయ్యేడు కుమారుతండ్రి భూపయ్య.

చెప్పండి తోట దాటగానే కుతూహలంగా ప్రశ్నించేడు కుమారు

రెండు క్షణాలకాలం నిశ్శబ్దంగా గడచింది.

నీకెలాచెప్పాలో తెలియడం లేదు కుమారు. నిన్న సాయంత్రం వసంత్ విహార్ దగ్గఱ కళావతి నాగరాజు కనిపించేరు,

'నాగరాజెవరు..?'

'మన రాజమణి అన్నయ్య పచ్చి దుర్మార్గుడు. కళ అతను గుసగుసలాడుకుంటున్నారు. నాకు భయంమేసింది...

కోవెలకనేవంకతో మీ తోటకొచ్చేను. కాస్తజాగ్రత్తగా దిరుగు. మరినే వస్తా. ఈ విషయం మణితో కూడా చెప్పాలి.

మామీద మీకున్న అభిమానానికి చాలా థేంక్సండీ కృతజ్ఞగా అన్నాడు కుమారు.

మౌనంగా సాగిపోయింది శారద.

ఆలోచనలతో పాటు ఊరిలోనికి సాగిపోయెడు కుమార్.

★ ★ ★

శనివారం-

చాలా ఆలస్యంగా తెల్లవారింది.

రాజమణి ఎంత సహృదయురాలు. నాచదువుకు సాయం జేస్తుంది... పెళ్ళి కూడా చేసుకుంటుందట... వద్దు...! పాపం...! ఏదో ఆవేశంలో అందగాని. నాలాటి పేదవాణ్ణి జేసుకుని ఆవిడేం సుఖపడుతుంది...? స్పష్టంగా చెప్పేయాలి..."

అతడాలోచనలకు బ్రేక్ లేస్తూ కీచుమంటూ ఓ చిన్నకారాగింది అతన ప్రక్కనే...!

ఉలిక్కి పడ్డాడు!

నవ్వుతూ పిలిచేడు నాగరాజు.

అబ్బ! ఏంత నిర్మలంగా నవుతున్నాడు...!

మనసులోనేఅనుకున్నాడు కుమార్

"రావోయ్ కుమార్ రారా, మా చెల్లి నీ గురించి పూర్తిగాచెప్పిందిలే... ముసుగులో గ్రుద్దులాటెందుకు ... మొఖాముఖి మాట్లాడుకుందాం తీసుకు రమ్మని మానాన్నగారు నన్ను నీదగ్గఱకు పంపించేరు...నిన్నే పెళ్ళి చేసుకుంటానని మాచెల్లి భీష్మించితే నేను భలే సంతోషించేనులే...! అలా వుండాలోయ్...ఈ ధనవంతులందరూ మారితేగానీ... అంతస్తులు అన్న బేధం పోయి సమాజం బాగుపడదు ... కూర్చో...! స్పీడు పెంచేడు నాగరాజు. యిల్లు చేరేవరకూ ఉపన్యసిస్తూనే యున్నాడు కుమార్.

మంచివాళ్లకందరూ మంచిగానే కనిపిస్తారు. నాగరాజుమాటలకు కుమార్ పొంగిపోయేడు. "శారదపొరబడింది. వీళ్లందరూ ఎంత అమృతమూర్తులో ననుకున్నాడు కుమార్ గూర్ఖా గేటు తీసేడు... చిన్నసైజు సింహమంతం వున్న ఆల్సేషియన్ డాగ్ పలుకరించింది! దానిలాగే నవుతూ నోట్లోవున్న పైపు నాడించేడు నాగేంద్రంగారు... హాలో...

"నమస్కారమండీ..." వినయముట్టిపడేలా రెండు చేతులూ కలిపేడు కుమార్.

"అమ్మాయ్... రాణి..." కేకవేశారాయన.

మేడమెట్లవైపు జూచేడు కుమార్.

"లేదుబాబూ... రాజమణి అమ్మగారు దేవాలయానికెళ్ళేరు... మనవి జేసుకున్నాడు ఘుర్ఖా.

'శనివారంగదూ!"

"సరే! వస్తుందిలే... రాజూ... మనయిల్లుతోట... అన్నీ చూపించీలోగా... క్విక్... అర్డర్ జారీజేసేరాయన.

"రావోయ్ కుమార్..." భూట్లు శబ్దం జేసుకుంటూ మేడ మెట్లక్కేడు నాగరాజు.

నవుకుంటూ అనుసరించేడుకుమార్.

"ఇది మానాన్నగారి గది, ఇది నా గది... ఇది మాచెల్లిగది... ఆ ఫొటో చూచేవా?"

"బావుందండీ... అబ్బ...! ఎంత అమాయకంగా నిర్మలంగానవుతుందో.. మెచ్చుకోకుండా వుండలేక పోయింది కుమారు మంచిమనస్సు.

నాగరాజు కళ్ళు ఎరుపుదిరగడమూ తను గమనించలేదు...!

"ఇంక క్రిందికి పోదాంపద... ఈ మెట్ల ప్రక్కదే మా సీజరుగది..."

"అరె! మీ ఇంట్లో కుక్కకు కూడా ఒకగది...! ఆశ్చర్యాన్ని ప్రకటించేడు! కుమార్.

"మరేమనుకున్నావ్... అసూయపడకు... నీవు రాగానే నీకూ ఓగది ఏర్పాటుచేస్తాం..."

"ఫన్నీ...!!"

"ఇది నా బెడ్... ఇది మా సీజర్ ఫుడ్ దీసుకునే సిల్వర్ ప్లేట్..." అంటూనె బయటకొచ్చేడు నాగరాజు... నాగేంద్రంగారిసైగననుసరించి ఘూర్ఖా కుక్క నొదిలేడు... అది ఆకలిగొన్న సింహంలా కుమార్ మీదికి దూకింది... అంతే. ఆ గది తలుపులు మూసుకుపోయినై..!!

"నాగేంద్రంగారూ. నాగరాజూ. అమ్మా మణి !!

కుమార్ కేకలు అరణ్యరోదనమయ్యాయ్.!!

సీజర్ అరుపులే భీకరంగా వినిపిస్తున్నాయ్!!

బయట నున్న దుష్టత్రయం నవుతుంది!!

పూర్తిగా శిక్షణివ్వబడిన అల్సేషియన్ డాగ్. పంజాతో కళ్ళనుపీకింది !!

అసలే పల్చటి లాల్చీ పై జామ పులి పంజాలాటి దాని గోళ్ళతో చీలికలయ్యేయ్ !!

ఇరవై నిమిషాలు కుక్క కు— కుమార్ కు పోరాటం బాగాజరిగింది !!

తరువాత కుమార్ స్వరంమరి వినిపించలేదు.!!

గుర్ఖా తలుపుదెరిచేడు.!

కుమార్ శిధిల శవాన్ని బయటకు లాగేడు.!!

"క్విక్ క్విక్ నిమిషాలమీద పనులు జరగాలి!! అరుస్తున్నారు నాగేంద్రం!

అప్పుడే లోనికొచ్చింది రాజమణి!

ఒక్కక్షణం ముగ్గురూ శిలా ప్రతిమలయ్యేరు.

రక్తసిక్తమైన కుమార్ శరీరాన్ని విడగుర్తుబట్టింది.!!

"కుమార్.!!" వ్యధిత హృదయంలో బాధరుమంది.

"కమాన్ క్విక్, దాన్నిలాగేయండి..." గాబరాగా అన్నారు నాగేంద్రం

నాగరాజు, రాజమణి చేయిపట్టుకుని పైకిగుంజేడు, నాగరాజు నాగేంద్రం, భయంకరు కళ్ళల్లోనికి కొక్కసారి జూచింది రాజమణి, నాన్న, అన్నయ్య ఆవిడకు ఒక్కసారే అర్ధమయ్యారు!.! అంతే. ఎక్కడో నరం తెగిపోయింది.!!

"కుమారు...కుమారు..." అరుస్తూ రోడ్డువైపు పరుగెత్తింది!!

మెన్టల్ షాక్ తగిలినట్లుంది " పట్టుకోండి, గో అన్ క్విక్.

వెనుకనుండి అరుస్తున్నాడు నాగేంద్రం..!!

యిది మన సమాజం!!

★

8—4—1972

కథ పేరు.......... ..........

నిర్ణయించినవారి పేరు..........

చిరునామా. ..................